ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

రంగసాయిపేటలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో శ్రీ వీరాంజనేయ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు రెండవ రోజు సోమవారం ఉదయం 10గంటలకు బ్రహ్మచారిని అవతార అలంకరణ పూజలు మరియు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు దర్శనం ఇచ్చారు. కురుమవాడలోని శివపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవములో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సంపుటి : 16 సంచిక : 086 మంగళవారం 13-10-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

ఢిల్లీలో 'ఇండియా' కూటమి మహా ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా, కేంద్ర ఎన్నికల సంఘం పక్షపాత ధోరణిని నిరసిస్తూ 'ఇండియా' కూటమి పిలుపునిచ్చిన మహా ధర్నాలో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ఈ మహా ధర్నా లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేశారు. సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహార శైలిపై నిరసన వ్యక్తం చేస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాం డ్ చేశారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించా ల్సిన అవసరం ఉందని, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా చర్యలు తీసుకోవాలని ధర్నాలో జ్ఞానేష్ కుమార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.తెలంగాణ భవన్ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు డీసీసీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు భారీ ర్యాలీగా ధర్నా వేదిక వైపునకు వెళ్లారు. కాగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న తమపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం, మెట్రో సేవలను నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు సర్ ఉపయోగించుకొని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిం చిందని.. అర్హులైన ఓటర్లను తొలగించిందని ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీ చేస్తోందని ఫైర్ అయ్యారు. సర్‌ను రద్దు చేయాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా నిరసనలు చేస్తుంటే బీజేపీ ప్రభుత్వం నాయకులపై విద్యార్థులపై కక్షపూరితంగా వ్యవహరిస్తుం దని ఆవేదన వ్యక్తం చేశారు. సీఈసీ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుందని ఆగ్రహిం చారు. ఎన్నికల కార్యాలయం పక్షపాతం చూపిస్తోందని మండిపడ్డారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించే వరకు తాము ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. మోదీ, అమిత్ షా 'సర్'ను వాడుకొని ఎన్నిక ల్లో గెలిచారని ధ్వజమెత్తారు. అధికారంలో ఎప్పటికీ ఉండా లనే ఆకాంక్షతో ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతు న్నారని ఆగ్రహించారు. ప్రజా స్వామ్యంలో ప్రతిపక్షాలు ఇంత పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నా వారు కనీసం స్పందించట్లేదని మండిపడ్డారు.



మా గూడు కూల్చేశారు.. న్యాయం చేయండి

న్యాయం కోసం కలెక్టరేట్ మెట్లెక్కిన శాత్రాజ్‌పల్లి బాధితులు

కాళ్లావేళ్లా వేడుకున్నా కనికరించలేదని ఆవేదన

ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేశారని మొర





మల్హార్, ప్రత్యక్ష సాక్షి

తాడిచర్ల పరిధిలోని శాత్రాజ్‌పల్లి బ్లాక్-2 సింగరేణి బొగ్గు గని ప్రాంతంలో అర్ధరాత్రి ఇళ్ల కూల్చివేతకు గురైన బాధితులు సోమవారం తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను కూల్చివేయవద్దని అధికారుల కాళ్లావేళ్లా వేడుకున్నా కనికరించకుండా కూల్చివేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బంగారం కుదువపెట్టి, అప్పులు చేసి రూ. 4 నుంచి 5 లక్షలు ఖర్చు చేసి నిర్మించు కున్న ఇళ్లను నేలమట్టం చేయడంతో రోడ్డున పడ్డామని వాపోయారు. మంత్రి శ్రీధర్‌బాబు స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం చేయకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అంతకుముందు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని కలిసి బాధితులు తమ గోడు వెళ్లబోసుకోగా, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్-2 బాధితులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో గుప్తనిధుల ముఠా అరెస్ట్



కాళేశ్వరం, ప్రత్యక్ష సాక్షి మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గుప్తనిధుల కోసం అక్రమ తవ్వకాలు జరుపుతున్న 8 మందిని కాళేశ్వరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో మసీదువాడలో మహమ్మద్ వాజిద్ అనే వ్యక్తి ఇంట్లో 8 మంది గుప్తనిధుల కోసం తవ్వకాలు జరుపుతున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో మొత్తం 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి ఒక మెటల్ డిటెక్టర్, 7 మొబైల్ ఫోన్లు, ఒక పార, ఒక బెలెనో కారును స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారి వివరాలను వెల్లడించగా దొడ్డ వేణుగోపాల్ - హైదరాబాద్, మూల మోహన్ - కరీంనగర్, ముడిమడుగుల శంకర్ - మంచిర్యాల, మహమ్మద్ వాజిద్, సయ్యద్ సలీం, సయ్యద్ సత్తార్, షేక్ తాజుద్దీన్ ఏ బాబా కాళేశ్వరంకు చెందిన వారుగా, ఇలియాజ్ ఆసరెల్లి, సిరోంచాకు చెందిన వారుగా గుర్తించి, ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నామని ఎస్సై తెలియజేశారు.

వేములవాడ పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల కమలాకర్ నియామకం



శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల కమలాకర్ నియమితులయ్యారు. పార్టీ నాయకత్వం ప్రకటన అనంతరం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన నియామక పత్రాన్ని బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ల చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ కేవలం పదవుల కోసం కాకుండా సిద్ధాంతాలకు కట్టుబడి జెండా కోసం నిబద్ధతతో పనిచేసే కార్యకర్తల పార్టీ అని స్పష్టం చేశారు. గత 15 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి, విజయానికి ఎడ్ల కమలాకర్ ఎంతో అంకితభావంతో సేవలు అందించారని కొనియాడారు. గతంలో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన బోనాల శివ దంపతులు ప్రస్తుతం కౌన్సిలర్‌గా కొనసాగుతుండటంతో, వారి స్థానంలో పార్టీకి నిరంతరం వెన్నుదన్నుగా నిలుస్తున్న కమలాకర్‌ను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో మున్సిపల్ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ముందస్తు ప్రణాళికలతో ప్రతి ఎన్నికల్లోనూ విజయం సాధించేలా కమలాకర్ చురుగ్గా వ్యవహరిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిస్తూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నూతన పదవికి కమలాకర్ వన్నె తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరంకు స్పందన.. 120 మందికి కంటి పరీక్షలు..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

ఎర్త్ ఫౌండేషన్ఆధ్వర్యంలో, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో సోమవారం సుల్తానాబాద్ లో ఎర్త్ ఫౌండేషన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించగా స్పందన లభించింది, ఈ శిబిరంలో మొత్తం 120 మంది పెద్దలు, పిల్లలు పాల్గొని కంటి పరీక్షలుచేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిలర్ అమిశెట్టి శ్రావణి మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ ద్వారా మహిళలు, యువత ఆర్థికంగా స్వావలంబన సాధించేలా టైలరింగ్, కంప్యూటర్, బ్యూటీషియన్, కర్రసాము వంటి వివిధ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడంఅభినందనీయమని అన్నారు. మహిళలకునైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు.ఎర్త్ ఫౌండేషన్ కో-ఫౌండర్ కలవేణి శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల అభివృద్ధే దేశ అభివృద్ధి అనే లక్ష్యంతో 2012 నుంచి ఎర్త్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని విద్య, కళలు, ఆరోగ్యం వంటి రంగాల్లో సేవలందిస్తోందని తెలిపారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరి ఆర్థిక స్వావలంబన ఎంతో అవసరమని, అందుకోసం స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా వివిధ వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు.అదేవిధంగా, ప్రతి మనిషి జీవితంలో కంటి చూపు ఎంతో కీలకమని, కంటి సమస్యలతో ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో ఈ ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అమిరీశెట్టి తిరుపతి, ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల, సెంటర్ ఇన్‌చార్జి బుచ్చిబాబు, కోఆర్డినేటర్లు రాజు, శ్రీధర, లత, అరుణ, సంధ్య పాల్గొన్నారు.



నిస్వార్థ సేవకుడు ఆర్.ఎం.పి సాయికుమార్ : మాజీ ఎమ్మెల్యే మధూకర్

టి.సత్యనారాయణ గౌడ్, ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

ఎలాంటి స్వార్థం లేకుండా పేద ప్రజలకు సేవలు అందించిన సాయికుమార్ నిస్వార్థ సేవకుడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు బియ్యని సాయి కుమార్ సోమవారం జయంతి సందర్భంగా వారి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ వైద్యుడిగా గ్రామంలోని పేదలకు మంచి వైద్య సేవలు అందించారని ఆయన గుర్తు చేశారు. ఈ కాలంలో ఏ వృత్తిలోనైనా డబ్బునే ఆశిస్తారని, కానీ సాయికుమార్ అలా కాకుండా తనవంతు సేవలు అందించి అందరి మనసులో చోటు సంపాదించుకుని ఆదర్శంగా నిలిచాడని అన్నారు. సాయి కుమార్ సేవలు మరువలేనివని, ఆయన ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సాయికుమార్ చిరస్తాయిగా నిలిచిపోయేలా విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆయన లేని లోటు తీరనిదని, ఆ కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మండల బిఆర్ఎస్ నాయకులు మరియు వారి బంధువులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



అన్నపూర్ణేశ్వరి అలంకరణలో భద్రకాళి అమ్మవారు

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్ర మహోత్సవములు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన తదుపరి అర్చకులు అమ్మవారిని అన్నపూర్ణేశ్వరిగా అలంకరించారు. అ రోజు ఉదయం అమ్మవారికి బ్రహ్మచారిణి, సాయంకాలం దేవజా దుర్గా క్రమాలలో పూజారాధనలు జరిపారు. ఉదయం మకర వాహన సేవ, సాయంకాలం చంద్రప్రభ వాహన సేవ పై ఊరేగించారు. నవదుర్గా క్రమంలోని బ్రహ్మచారిణి దుర్గా క్రమంలో ఆరాధింపబడిన అమ్మవారు సాధకుల దృష్టిని శరీరంలోని స్వాధిష్టాన చక్రంమీద కేంద్రీకరింపజేసి సాధకుడిని విష్ణుమూర్తి యొక్క అనుగ్రహానికి పాత్రులను చేసి అధికారం, జ్ఞానం రెండింటినీ ప్రసాదిస్తుంది. దేవజా దుర్గా ఈమె సమస్త దేవతా కోపనంభూత, సాధకుడిని బాధిస్తున్న అసురీ శక్తులను దునిమి పారేస్తుందని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.మకర వాహనం మీద అమ్మవారిని గంగాభవానిగాను, చంద్రప్రభ వాహనం మీద అమ్మవారిని రాజరాజేశ్వరిగాను అలంకరించారు. మకర వాహనం మీద గంగాభవానిగా అమ్మవారిని దర్శించడం వల్ల జలగండాలు దూరమవుతాయి, చంద్రప్రభ వాహనం మీద రాజరాజేశ్వరిగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల సాధకుడు చంచలత్వాన్ని వీడి మనస్సు స్థిరమై సాధనలో నిమగ్నమవుతాడు. మూడవ రోజు మంత్ర దీక్షకు సంకేతంగా అమ్మవారిని గాయత్రిగా అలంకరిస్తే ఆ మంత్ర దీక్షకు ముందు రెండవ రోజు సాధకుడి తల్లితో సహా భోజనం పెడతారు, దానికి సంకేతంగా రెండవ రోజు అన్నపూర్ణేశ్వరిగా అమ్మవారిని అలంకరించడంలోని నేపధ్యం. ఈ అన్నపూర్ణేశ్వరి అలంకారంలో వున్న అమ్మవారిని దర్శించడం వల్ల ఆకలి బాధలు దరిచేరవు. భక్తులకు మృష్టాన్నప్రాప్తి కలిగి అధిక కాలం సాధన కొరకు వెచ్చించే బుద్ధి ఏర్పడుతుంది. అనంతరం నారీమణులు దేవాలయ మహామండపంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా నూర్యకుటీర్ అధినేతలు తంగళ్ళపల్లి తిరుమలాదేవి సంపత్ కుమార్, హర్షవర్ధన్-డా॥ మానస దంపతులు, కుమారి వైష్ణవి, బైరి రవికృష్ణగౌడ్ - సరోజన, హరికృష్ణ-హరిత దంపతులు, ఊడుగుల సాయికిరణ్-డా॥ హర్షిత దంపతులు, గీతాభవన్, రాఘవేంద్ర టిఫిన్స్ హటరీటల్స్ అధినేతలు బాలచంద్రహోళ్ళ- రేణుక దంపతులు, చంద్రశేఖర శెట్టి- జ్యోతి దంపతులు, కొప్ప నాగరాజశెట్టి -ప్రభావతి దంపతులు, అన్నపశెట్టి- హేమ దంపతులు, సందీప్ దీవెశెట్టి-సమ్రత దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్ణాటక సంగీతం మరియు కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి.

సింగరేణి కార్మికులకు రావాల్సిన లాభాల వాటా వెంటనే ఇవ్వాలి : ఐఎన్టీయుసి

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ఐ ఎన్ టి సి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు ఐఎన్టీయూసీ నాయకులు కాంపల్లి సమ్మయ్య, దేవి భూమయ్యలు మాట్లాడుతూ గత నెల సింగరేణి సి అండ్ ఎం డి తో డిప్యూటీ సీఎం తో పాటు మంత్రులు శ్రీధర్ బాబు వివేక్ వెంకటస్వామి కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు సింగరేణి కార్మికుల సమస్యలపై మాట్లాడడం జరిగిందని ఐ ఎన్ టి సి నాయకులు తెలిపారు.మెడికల్ బోర్డు ప్రతినెల నిర్వహించాలని దీనిలో 80% ఇన్వాల్యుడేషన్ చేయాలని, సింగరేణియాజమాన్యానికి తెలపడం జరిగిందని అంతేకాక కార్మికులకు రావాల్సిన లాభాల వాట ఇవ్వాలని కోరడం జరిగిందని ఈనెల 15 లోపు ఇచ్చేందుకు సన్నద్ధం జరుగుతుందని అంతేకాక సింగరేణికి బకాయిలు పడ్డ జెన్కో తో పాటు, ట్రాన్స్కో లు 59 వేల కోట్లు ఇవ్వాలని వెంటనే బకాయిలు చెల్లించి కార్మికులకు అందేలా మంత్రులు ఎమ్మెల్యేలు కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీ నాయకులు, ఫిట్ సెక్రటరీలు, పలువురు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్



డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

పేదల వైద్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వోన్నాల శ్రీనివాస్ అన్నారు రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు వైద్యం అందించడమే ముఖ్యమంత్రి సహాయనిధి లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తుందని ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని పేద, కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబానికి వాటి ప్రయోజనాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మంతెన మల్లమ్మ, దామక శిరీష, గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్ మాజీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగుల రాజ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, మంద సృజన ప్రధాన కార్యదర్శులు మేకల సురేందర్, బత్తుల వేణు ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నక్క శ్రీనివాస్ , సోషల్ మీడియా ఇంచార్జ్ బొద్దుల ప్రేమ్ సాగర్, పట్టణ నాయకులు దామక రమేష్, కనుకుంట్ల కనకయ్య, కుదిరే రామస్వామి మహిళా నాయకులు జాలిగపు రాజేశ్వరి, దీప, అనూష, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్షిప్ టెస్టుల పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్న ప్రవేట్ కళాశాల యాజమాన్యంపై చర్య తీసుకోవాలి

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ డిమాండ్

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)



కరీంనగర్ జిల్లాలో ప్రవేట్ పాఠశాలలు జూనియర్ కళాశాలలు విద్యా సంవత్సరం ముగియకముందే స్కాలర్షిప్ టెస్టులు నిర్వహించి ముందస్తు అడ్మిషన్ల పేరుతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న ప్రైవేటు పాఠశాల కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , జిల్లా ఉపాధ్యక్షులు దుప్పటపల్లి మురళి మరియు మిట్ట మధుతో కలిసి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ కరీంనగర్ తో పాటుగా ఇతర ప్రాంతాలలో వచ్చే విద్యా సంవత్సరానికి గాను స్కాలర్షిప్ టెస్ట్ పేరిట విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రలోభాలకు గురి చేస్తున్న పాఠశాలలు జూనియర్ కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి గాని ఇంటర్మీడియట్ అధికారి గాని పలుమార్లు వినతి పత్రం ఇచ్చిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.. ప్రవేట్ పాఠశాల కళాశాల యజమాన్యాలను ప్రోత్సహిస్తూ అడ్మిషన్లను చేసుకునే విధంగా పరోక్షంగా సహకరిస్తున్నారు.. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తమరికి మనవి చేసుకుంటున్నామని తెలిపారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరానికి ఇప్పటినుండి అడ్మిషన్లకు ఆయా కళాశాలలు టెస్ట్ నిర్వహించకుండా ఆదేశాలు జారీ చేసి , చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని తమరికి సమన్వయంగా మనవి చేసుకుంటున్నాము..

మంథని పట్టణంలోని గోదావరి నదిలో మిషనరీలతో జరుగుతున్న అక్రమ మట్టి పనులను నిలిపివేయాలి



టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని గోదావరి నది తీరంలో వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్- 1972 ను తుంగలో తొక్కి పుష్కర ఘాట్ నిర్మాణ పనులు నిర్వహించే కాంట్రాక్టర్ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ఉల్లంఘించి మిషనరీలతో గోదావరి నదిలో నిలువ ఉన్న నీటి నిలువలను పూడుస్తూ ప్రకృతి వనరులైన ఇసుక మరియు బండలను ధ్వంసం చేస్తూ అక్రమంగా పనులు చేపడుతున్నారని ఇట్టి కాంట్రాక్టర్ పై వన్యప్రాణుల సంరక్షణ చట్టం 1972 ప్రకారంగా సంబంధిత కాంట్రాక్టర్ పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని పనులను వెంటనే నిలిపివేయాలని తెలుపుతున్నాను

లేనిచో నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నేషనల్ ఎన్విరాన్మెంటల్ అండ్ ఫారెస్ట్ శాఖలకు ఫిర్యాదు చేయనున్నట్లు సోమవారం మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు కు వినతి పత్రంలో వివరిస్తూ వివరణ ఇవ్వడం జరిగింద మంథని పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు బూడిద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి

సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని మండలం సూరయ్య పల్లి రైతు వేదికలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎల్ నినో ప్రభావం, వ్యవసాయ రంగంపై దాని ప్రభావం, రైతులకు ఎదురయ్యే సమస్యలు, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు, వ్యవసాయ, సహకార శాఖ కమిషనర్లు, శాస్త్రవేత్తలు పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వర్షపాతంలో మార్పులు చోటుచేసుకున్నందున రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆరు తడి పంటల సాగుపై ప్రణాళికలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తీసుకునే చర్యలకు సహకార రంగం ద్వారా తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వానకాలం పంటలను కాపాడేందుకు పలు ప్రత్యేక ముందస్తు చర్యలు చేపడుతున్నారని, అంతే గాకుండా రాబోయే డిసెంబర్ నాటికి ఎల్ నినో ప్రభావం తీవ్ర రూపం దాల్చనుందని, రబీ సీజన్ లో తక్కువ నీటి వినియోగం గల పప్పు దినుసులు, మొక్క జొన్న లాంటి పంటలు వేసుకోవాలని సూచిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ కుడుదుల వెంకన్న, సర్పంచులు లక్కాకుల సత్యనారాయణ, మేడ రాజయ్య, ఏ వో నవ్య, ఏ ఈ వో లు ప్రత్యూష, శివ కుమార్, మురళి మధు, మధుకర్, హారిక, సౌమ్య, ఏపీఎం, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఆర్టీఐ కమిటీ సభ్యులు..

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని




సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాచార హక్కు చట్ట సాధన కమిటీ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర ప్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పాండ్రాల రాజు నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించడం, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు కల్పించిన హక్కులపై అవగాహన పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను చాటే కార్యక్రమాలు నిర్వహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ చట్టంపై అవగాహన పెంచుకుని ప్రభుత్వ పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించిన సమాచారాన్ని చట్టబద్ధంగా పొందాలని సూచించారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని క్రమం తప్పకుండా సంరక్షించినప్పుడే పర్యావరణానికి ప్రయోజనం చేకూరుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, సమాచార హక్కుపై ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి సామాజిక కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పాండ్రాల రాజు, జిల్లా ఇన్‌చార్జ్ తోగరి సురేష్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కొమురోజు సురేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేగోలపు సురేష్, జిల్లా అధికార ప్రతినిధి కాశిపేట శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు యాసం శ్రావణ్, జిల్లా కార్యదర్శి బూడిద అనిల్, ఆర్ల సనిల్ పాల్గొన్నారు. అలాగే మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామడుగు శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాయి చరణ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బూడిద రాజు, రామగుండం డివిజన్ ఉపాధ్యక్షుడు రామచందర్, మంథని డివిజన్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎల్పుల సాంప్రూట్ పాల్గొన్నారు. లక్కేపూర్ సర్పంచ్ ఈసంపల్లి లక్ష్మి శ్రీనివాస్, ఉపసర్పంచ్ తోగరి సురేష్, తోటగోపయ్యపల్లి సర్పంచ్ దొబ్బల రమేష్, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, వార్డు సభ్యులు బొడ్డు శేఖర్, గుంజపడుగు స్వాతి కుమార్, తోగరి మౌనిక కిరణ్, మంథని సులోచన సంపత్, బడికెల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఆకాంక్ష పటేల్ విజయం స్ఫూర్తిదాయకం

కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నర్సింహారాములు



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

దేశంలో మినీ సివిల్స్‌గా పేరుపొందిన స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ పరీక్ష ద్వారా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఆదాయపు పన్ను (ఐటి) శాఖలో శెంకేసి ఆకాంక్ష పటేల్ సూపరింటెండెంట్ గా ఎంపిక కావడం హర్షణీయమని కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నర్సింహారాములు అన్నారు. రంగశాయిపేటకు చెందిన ఆకాంక్ష పటేల్. సూపరింటెండెంట్ గా ఎంపికై, ఉద్యోగంలో చేరిన సందర్భంగా స్థానికంగా సోమవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నర్సింహారాములు మాట్లాడుతూ నిరంతర శ్రమ, కృషి, పట్టుదలతో ఆకాంక్ష ఉన్నత ఉద్యోగం సాధించడం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తనవంతు తోడ్పాటు ను అందించాలని కోరారు. ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని కోరారు. ఆకాంక్ష్ ను ప్రోత్సహించిన తల్లిదండ్రులు శంకర్ రావు, వాణి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సమితి న్యాయ నిర్ణేతలు కత్తి సాంబయ్య, జక్కుం దామోదర్, కోల రాము, బొలిశెట్టి కమలాకర్, ఎలుగు రవికుమార్, సుంకర సుధాకర్, బూర సంతోష్ కుమార్, కొట్టే వినయ్ కుమార్, కత్తరపెల్లి వేణు, సుంకర సుజాత దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకాంక్ష్‌ను ఘనంగా సత్కరించారు.

విలేకరికి అండగా మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు అనారోగ్యంతోఉన్న విలేకరికి ఆర్థిక సహాయం..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్



జగిత్యాల జిల్లా మెట్‌పల్లి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తోటి విలేఖరికి మెట్‌పల్లిహోహోప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు అండగ నిలిచారుహోసోమవారం హోవిలేఖరికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు హోమెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు జంగం విజయ్ అనారోగ్యం తో నిజామాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ప్రెస్ క్లబ్ సభ్యులు సోమవారం ఆసుపత్రికి వెళ్లిహోహోవిజయ్ ఆరోగ్య పరిస్థితి పై వైద్యులతో మాట్లాడి తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులకు 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ గౌరవ సలహాదారు దాసం కిషన్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అఫ్రోజ్‌హోహోమాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ లు పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీ భూమయ్య ఇంటిలో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు త్రుటిలో తప్పిన ప్రమాదం..

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్



పెద్దపెల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని బాపూజీనగర్‌లో మాజీ వైస్ ఎంపీపీ కొట్టె భూమయ్య నివాసంలో సోమవారం గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు చెలరేగి ఓకే సారీ రూమంతా వ్యాపించడంతో భయపడిన కుటుంబ సభ్యులు వెంటనే కొంతమంది ఉపాయంతో గ్యాస్ మంటలను ఆర్పీయడంతో కొంతమేరకు ఆస్తి నష్టం జరిగినప్పటికీ ఎవరికి ఏం కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్న కుటుంబ సభ్యులు విషయం తెలిసిన వెంటనే హుటా హుటిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అనంతరం ప్రమాదానికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాద ఘటనపై వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

మంథని ప్రకండ భజరంగ్ దళ్ నూతన కమిటీ ఎన్నిక..

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథనిరూరల్



పెద్దపల్లి జిల్లా మంథని విశ్వ హిందూ పరిషత్ మంథని ప్రకండ.భజరంగ్ దళ్ నూతన కమిటీ సోమవారం వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విశ్వ హిందూపరిషత్ కరినగర్ విభాగ్ కార్యదర్శి.అయోధ్య రవీందర్ మరియు పెద్దపల్లి జిల్లా భజరంగ్దల్ సంయోజక.సంపత్ యాదవ్,పాల్గొన్నారు వీరి సమక్షం లో విశ్వ హింద్ పరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా నూతన భజరంగ్దల్ కమిటీని ప్రకటించడం జరిగింది మంథని ప్రకండ భజరంగ్దల్ సంయోజక్ గా నరేడ్ల రాజేష్,సహ సంయోజకులుగా జెంబోజు సాయి,భోగే సందీప్,గోరక్షా ప్రాముఖ్ తోగరి రాజ్ కుమార్..సురక్షా ప్రాముఖ్.ఎడ్ల ఉమేశ్,బలోపాసన కేంద్ర.జెంగపల్లి అభిషేక్.. అకాడ ప్రముఖ .వడ్ల కొండ శ్రావణ్.. విద్యార్థి.ప్రాముఖ.దేవాంశ్..సభ్యులుగా..తాటి రాము..రాంబాబు..ఎరుకల రాజేష్..తేజు.రమేష్....ఈ కార్యక్రమం లో విశ్వ హిందూ పరిషత్ మంథని ప్రకండ అధ్యక్షులు రావుల సతీష్,ఉపాధ్యక్షులు బోట్ల ఆంజనేయులు,సత్సంగ్ ప్రాముఖ్, కొమురవెల్లి హరిష్.సహకార్యదర్శి,గుండా శ్రీనివాస్, ఎల్లంకి హరి,మందిరమ్ట్ .మెడగోని రాజమౌళి గౌడ్,మరియు పరిషత్ సభ్యులు అమ్మవారి మాలా వేసుకున్న స్వాములు హిందూ బంధువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, హిందూ ధర్మ పరిరక్షణ, సేవా కార్యక్రమాలు, సమాజ ఐక్యత కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పెద్దలు సూచించారు.


పలు వార్డులలో హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేసిన మున్సిపల్ అధికారులు..


డి సుధాకర్ ప్రత్యక్షహోసాక్షి మెట్‌పల్లి టౌన్



జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రెండు హైమాస్ట్ లైట్లనుహోహోసోమవారం మెట్‌పల్లి పట్టణంలోని 11వ వార్డ్ కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ ప్రారంభించారు పట్టణ 11వ వార్డ్‌హోహోహోకార్యాలయం వద్దహోహోరాత్రివేళల్లో వెలుతురు సమస్యను తగ్గించిహోహోప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ లైట్లను ఏర్పాటు చేశారు పట్టణహోహో11వ వార్డ్ కార్యాలయం వద్ద ఒక హైమాస్ట్ లైట్‌నుహోహోహనుమాన్ ఆలయం వద్ద మరో హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు ఈ లైట్లతో ఆయా ప్రాంతాల్లో రాత్రివేళల్లో వెలుతురు మెరుగుపడటంతో పాటు ప్రజలకుహోహోస్థానికులకు ఎంతో ప్రయోజనం కలగనుంది ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్‌హోహోపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసుద్దీన్‌హోహోకాంగ్రెస్ కౌన్సిలర్లు నాయకులుహోహోకార్యకర్తలు, వీడీసీ సభ్యులు బూరం రాజేష్ ఇతర నాయకులు వీడీసీహోహోసభ్యులు వార్డు ప్రజలుహోహోతదితరులు పాల్గొన్నారుహోహోవెంకటరావుపేట్ కాలనీలోహోహోమౌలిక సదుపాయాల కల్పనకు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

తీపి రుగ్మతను.. తిప్పి కొడదాం





డయాబెటిస్.. దాదాపు ప్రతి ఇంట్లో వినిపించే జీవనశైలి ప్రధానమైన జబ్బు. ఇది ఒక్కసారి వస్తే జీవితాంతం వదలదు. బతికినంత కాలం మందులు వాడాల్సిందే. అయితే, ఇది నిన్నటి మాట. వచ్చిన రోగాన్ని తిరిగి వెనక్కి పంపించవచ్చనేది నేటి భరోసా! అవును ఇది అక్షరాల నిజమే. డయాబెటిస్‌ను నియంత్రించడమే కాకుండా వ్యాధిని వెనక్కి తిప్పి కొట్టవచ్చంటున్నారు వైద్యరంగ నిపుణులు. దీనికి కొన్ని నియమ నిబంధనలు, వయసు పరిమితి, వ్యాధి వచ్చిన కాలపరిమితి లాంటివి కీలకం అని చెబుతున్నారు. ఒక్కసారి షుగర్ వ్యాధి వచ్చిన తర్వాత రివర్సల్ డయాబెటిస్ ఎలా సాధ్యం, అందుకు పాటించాల్సిన ఆరోగ్య నియమాలు, తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

డయాబెటిస్ అంటే రక్తంలో చక్కెర (బ్లడ్ గ్లూకోజ్) స్థాయిలు పెరగడం. 80వ దశకానికి ముందు డయాబెటిస్ అనే సమస్య ఒకటి ఉందనే విషయం చాలామందికి తెలియదు. కాలక్రమేణా ఈ సమస్య 60 ఏండ్లు పైబడిన వారికి, బాగా డబ్బున్నవాళ్లలో మాత్రమే ఎక్కువగా కనిపించేది. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఉరుకులు పరుగుల ఉద్యోగాలు తదితర కారణాలతో ప్రస్తుతం ఈ వ్యాధి వయసు, ఆర్థిక స్థాయి, లింగ భేదంతో సంబంధం లేకుండా అందరిలోనూ వస్తున్నది. పిల్లల్లో జువైనల్ డయాబెటిస్‌గా లేదా టైప్-1 డయాబెటిస్‌గాను, పెద్దల్లో ఎక్కువ శాతం టైప్-2 డయాబెటిస్ రూపంలో దాడి చేస్తుంది. శాస్త్రీయంగా చూస్తే డయాబెటిస్ రావడానికి ప్రధాన కారణం క్లోమగ్రంథిలోని బీటా కణాలు అవసరమైనంత మోతాదులో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేక పోవడం. లేదా ఉత్పత్తి అయిన ఇన్సులిన్ సరిగా పనిచేయకపోవడం. వ్యాధి నిరోధక వ్యవస్థకు సంబంధించిన కారణం వల్ల చిన్నారుల్లో కూడా ఈ సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. బీటా కణాలు పనిచేయకపోవడం పిల్లల్లో అసలు ఇన్సులిన్ తయారు కాదు. అందు వల్ల వీళ్లకు తప్పనిసరిగా ఇన్సులిన్ ఇంజెక్షన్లు అవసరం అవుతాయి. పెద్దవారిలో సర్వసాధారణంగా కనిపించేది రెండో రకం డయాబెటిస్.

90 శాతం మంది మధుమేహులు టైప్-2 ఉన్నవారే. జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం వల్ల దీన్ని నియంత్రించవచ్చు. స్థూలకాయం ఉన్న కొందరు మహిళల్లో గర్భిణిగా ఉన్నప్పుడు కనిపించేది జెస్టేషనల్ డయాబెటిస్. ఇది తాత్కాలికమే అయినప్పటికీ దీర్ఘకాలంలో టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువ.

ఎలా వెనక్కి పంపవచ్చు?: టైప్-2 డయాబెటిస్ ఉన్న రోగుల్లో మాత్రమే రివర్సల్ డయాబెటిస్ సాధ్యపడుతుంది. అంటే వ్యాధిని వెనక్కి పంపవచ్చు. టైప్-1 వారిలో రివర్సల్ డయాబెటిస్ సాధ్యపడదు.

ఎప్పుడు సాధ్యం?: షుగర్ వ్యాధి వచ్చిన రెండు సంవత్సరాల్లోపు, లేదా ప్రీ డయాబెటిస్ దశలో రివర్సల్ డయాబెటిస్ సాధ్యమవుతుంది. అంటే వచ్చిన రోగాన్ని వెనక్కి పంపవచ్చు. ఈ రివర్సల్ డయాబెటిస్ అనేది గతంలో కూడా ఉన్నది. కాకపోతే అప్పుడు అందుబాటులో ఉన్న మందులతో అది పెద్దగా సాధ్యపడలేదు. ప్రాచుర్యంలోకి కూడా రాలేదు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ రివర్సల్ డయాబెటిస్‌పై దృష్టి పెట్టారు. వైద్యరంగంలో వస్తున్న మార్పుల్లో భాగంగా ప్రస్తుతం ఊబకాయం కోసం కొత్త కొత్త మందులు అందుబాటులోకి వస్తున్నాయి. వీటి సాయంతో రివర్సల్ డయాబెటిస్ మంచి ఫలితాలు ఇస్తున్నది. జీవనశైలిలో మార్పులతోపాటు కొన్ని రకాల మందులతో రివర్సల్ డయాబెటిస్ సాధ్యపడుతుంది.

సాధారణ చక్కెర స్థాయిలు: పరగడుపున (అల్పాహారానికి ముందు) ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ స్థాయిలు 100 ఎంజీ/డీఎల్ కంటే తక్కువగా ఉండాలి. భోజనం చేసిన రెండు గంటల్లోపు పోస్ట్ ప్రాండియల్ బ్లడ్ గ్లూకోజ్ స్థాయిలు 140ఎంజీ/డీఎల్‌గా ఉండాలి.

చికిత్సా పద్ధతి: షుగర్ వ్యాధి వచ్చి, మందులు వాడుతున్న వారికి లేదా ప్రీ-డయాబెటిస్ రోగులకు రివర్సల్ డయాబెటిస్ చికిత్స అందించవచ్చు. అయితే ఇది అందరికీ సాధ్యపడదు. వ్యాధి వచ్చిన రెండేండ్ల లోపు వారిలో మాత్రమే మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఇక చికిత్స విధానంలోకి వెళ్తే షుగర్ వ్యాధిగ్రస్తులు డయాబెటిస్ మందులు వాడుతూనే వైద్యుల సూచన మేరకు ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులు కూడా చేసుకోవాలి. అంతేకాకుండా వ్యాయామం తప్పనిసరిగా చేయాలి. దీనివల్ల నెమ్మదిగా షుగర్ అదుపులోకి వస్తుంది. మొదటి నెలలోనే ఫలితాలు కనిపించడం మొదలవుతుంది. వీరికి మొదటి మూడు నెలల వరకు ప్రతినెలా షుగర్ పరీక్షలు చేస్తూ పర్యవేక్షించాలి. ఆ తర్వాత ప్రతి 3 నెలలకు ఒకసారి షుగర్ టెస్టు చేయాల్సి ఉంటుంది. అయితే వ్యాధి నియంత్రణలోకి వచ్చిన తర్వాత క్రమంగా మందుల మోతాదును తగ్గిస్తూ పోతారు. ఫాస్టింగ్ (పరగడుపున) బ్లడ్ గ్లూకోజ్ స్థాయిలు 100ఎంజీ/డీఎల్ కంటే తక్కువగా, పోస్ట్ ప్రాండియల్ (తిన్న రెండు గంటల తర్వాత) బ్లడ్ గ్లూకోజ్ స్థాయిలు 140ఎంజీ/డీఎల్, హెచ్‌బీఏ-1సి శాతం 5.7కంటే తక్కువగా వచ్చిన తర్వాత డయాబెటిస్ మందులను పూర్తిగా నిలిపివేస్తారు.

మూడు నెలల తర్వాత..: డయాబెటిస్ మందులు మానేసిన 3 నెలల తర్వాత కూడా ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ స్థాయిలు 100ఎంజీ/డీఎల్ కంటే తక్కువగా, పోస్ట్ ప్రాండియల్ బ్లడ్ గ్లూకోజ్ 140ఎంజీ/డీఎల్‌గాను, హెచ్‌బీఏ 1సి 5.7 శాతం కంటే తక్కువగా ఉంటే అప్పుడు రోగిని రివర్సల్ డయాబెటిస్ కింద పరిగణిస్తారు. అంటే షుగర్ వ్యాధి తగ్గినట్టుగా భావించవచ్చు. ప్రస్తుతం 10 మంది డయాబెటిస్ రోగులకు రివర్సల్ చికిత్స అందిస్తే అందులో ఆరుగురిలో వ్యాధి నియంత్రణలోకి రాగా ఇద్దరిలో రివర్సల్ డయాబెటిస్ ఫలితాలు వస్తున్నాయి. డైట్, బరువు, ఆహారపు అలవాట్లు మార్చుకుని, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే రివర్సల్ డయాబెటిస్ సాధ్యమే! అంటే తాత్కాలికంగా షుగర్ తగ్గవచ్చు. ఈ సమయంలో షుగర్‌ను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి. అయితే, మందులు వాడాల్సిన అవసరం లేదు. పాంక్రియా (క్లోమగ్రంథి) సామర్థ్యం అధికంగా ఉండటం వల్ల షుగర్ స్థాయిలు తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

రీ-రివర్స్ డయాబెటిస్: ఒక్కసారి వచ్చి, తగ్గిపోయిన తర్వాత మళ్లీ వచ్చే డయాబెటిస్‌ను రీ-రివర్స్ డయాబెటిస్ అంటారు. జీవనశైలి, ఆహారపు అలవాట్లు సరిగ్గా పాటించకపోతే అప్పుడు మళ్లీ డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంటుంది. అయితే రివర్సల్ డయాబెటిస్ ఫలించిన కొందరు రోగుల్లో ఆరు నెలలకే మళ్లీ రీ-రివర్స్ డయాబెటిస్ రావచ్చు. ఆరోగ్య నియమాలు తు.చ. తప్పకుండా పాటించే వారిలో కొన్ని సంవత్సరాల వరకు కూడా మళ్లీ డయాబెటిస్ రాకపోవచ్చు.

పాటించాల్సిన ఆహార నియమాలు: బాగా మరపట్టిన బియ్యంతో చేసిన అన్నం తినకూడదు. బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ, దోశ వంటి తెల్లటి పిండి పదార్థాలతో తయారుచేసిన వంటకాలకు దూరంగా ఉండాలి. ఆలు, బీట్‌రూట్, క్యారెట్లు కూడా తీసుకోకూడదు. బేకరీ పదార్థాలను అసలే తినకూడదు. కాఫీ, టీలో చక్కెరను పూర్తిగా తగ్గించాలి. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. కుటుంబ నేపథ్యం ఉన్నవారు..

కుటుంబ నేపథ్యంలో డయాబెటిస్ బాధితులు ఉన్నవారు పై నియమాలు కచ్చితంగా పాటించాలి. ప్రతిరోజూ కనీసం 20 నిమిషాలు లేదా వారంలో 150 నిమిషాలు వాకింగ్ లేదా రన్నింగ్ వంటివి చేయాలి. తల్లిదండ్రులకు షుగర్ ఉంటే వారి పిల్లలు తమ బరువును అదుపులో ఉంచుకోవాలి. ముఖ్యంగా డైట్‌ను కంట్రోల్ చేస్తే షుగర్ వ్యాధి రాకుండా నివారించుకోవచ్చు.

బరువు తగ్గడానికి..: జీఎల్‌పి-1 ఎనలాక్ మందులు సిమాగ్లూటైడ్, నీరాగ్లూటైడ్ తదితర మాలిక్యూల్స్ అందుబాటులో ఉన్నాయి. వీటివల్ల షుగర్ నియంత్రణలోకి వచ్చి ఆహారం తీసుకోవడం తగ్గుతుంది. దీంతో బరువు తగ్గడమే కాకుండా షుగర్ కూడా నియంత్రణలోకి వస్తుంది. చివరగా వ్యాధి రివర్సల్ అయ్యే అవకాశాలు ఉంటాయి.



రాత్రి పూట ఎట్టి పరిస్థితిలోనూ ఈ ఆహారాలను అసలు తినకండి..

ప్రస్తుతం ఉరుకుల పరుగుల బిజీ యుగం కారణంగా చాలా మంది అస్తవ్యస్తమైన జీవనశైలిని పాటిస్తున్నారు. ముఖ్యంగా ఆహారం విషయంలో శ్రద్ధ ఉండడం లేదు. ఇష్టం వచ్చిన సమయానికి ఏది పడితే దాన్ని తింటున్నారు. సాయంత్రం అయిందంటే చాలు.. జంక్ ఫుడ్‌ను విపరీతంగా లాగించేస్తున్నారు. ఇక రాత్రి పూట అధికంగా క్యాలరీలు ఉండే ఆహారాన్ని ఆలస్యంగా తింటున్నారు. ఇలా ఆహారం విషయంలో ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తుండడం వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయి. ఆహారం విషయంలో జాగ్రత్తలను పాటించకపోవడం వల్ల అధికంగా బరువు పెరుగుతున్నారు. డయాబెటిస్ వస్తోంది. గుండె జబ్బుల బారిన పడుతున్నారు. అయితే రాత్రి పూట కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండడం వల్ల ఆరోగ్యానికి కలిగే హాని నుంచి కొంత వరకు అయినా తప్పించుకున్న వారు అవుతారు. రాత్రి సమయంలో కొన్ని ఆహారాలను తినడం మానేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు.

కారం, మసాలాలు, నూనె పదార్థాలు..: రాత్రి పూట చాలా మంది కారం, మసాలాలు అధికంగా ఉండే ఆహారాలను తింటుంటారు. ముఖ్యంగా నాన్ వెజ్ కూరలు, బిర్యానీ, పులావ్ వంటి ఆహారాలను తింటుంటారు. అయితే రాత్రి పూట వీటిని తింటే జీర్ణాశయంలో ఆమ్లాలు అధికంగా ఉత్పత్తి అవుతాయి. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాక అజీర్తి ఏర్పడుతుంది. కడుపులో మంట, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. ఇవి నిద్రకు భంగం కలిగిస్తాయి. దీంతో రాత్రి పూట సరిగ్గా నిద్ర ఉండదు. ఇది మళ్లీ ఇతర వ్యాధులకు కారణమవుతుంది. కనుక రాత్రి పూట కారం, మసాలా ఆహారాలను తినడం మానేయాలి. అలాగే పకోడీలు, సమోసాలు, నూనె అధికంగా వేసి తయారు చేసే వేపుళ్లు, నూనె పదార్థాలు, ఇతర జంక్ ఫుడ్‌ను కూడా రాత్రి పూట తినకూడదు. ఇవి జీర్ణక్రియను నెమ్మదింపజేస్తాయి. పొట్టలో గ్యాస్ ఏర్పడేలా చేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం వస్తుంది. రాత్రి పూట నిద్ర కూడా సరిగ్గా పట్టదు.

కొవ్వులు, ప్రోటీన్లు..: రాత్రి పూట చాలా మంది రెస్టారెంట్లను తెప్పించుకున్న ఫుడ్‌ను తింటారు. లేదా బయటకు వెళ్లి భోజనం చేస్తుంటారు. ఈ క్రమంలోనే చాలా మంది చికెన్, మటన్, చేపలు, రొయ్యలు వంటి నాన్ వెజ్ ఆహారాలను బయట అధికంగా తింటుంటారు. వీటిని రాత్రి పూట తినడం అంత మంచిది కాదు. ఉదాహరణకు కబాబ్స్, బటర్ చికెన్ వంటి వాటిల్లో కొవ్వులు, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి రాత్రి పూట జీర్ణం అయ్యేందుకు సమయం పడుతుంది. కనుక రాత్రి వీటిని తీసుకోవడం మానేయాలి. అలాగే చక్కెర అధికంగా ఉండే ఆహారాలను లేదా స్వీట్లను రాత్రి పూట తినకూడదు. ఇవి షుగర్ లెవల్స్‌ను విపరీతంగా పెంచుతాయి. దీంతో నిద్రకు ఆటంకం కలుగుతుంది. అలాగే దీర్ఘకాలంగా ఇలా చేస్తే టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి.

టీ లేదా కాఫీ, ప్రాసెస్డ్ ఫుడ్స్..: కొందరు రాత్రి పూట భోజనం చేసిన అనంతరం టీ లేదా కాఫీ సేవిస్తుంటారు. ఇలా చేస్తే కెఫీన్ శరీరంలో అధిక మొత్తంలో చేరుతుంది. ఇది నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. కనుక రాత్రి పూట టీ, కాఫీలను తాగకూడదు. అయితే అంతగా తాగాలనిపిస్తే హెర్బల్ టీలను సేవించవచ్చు. కమోమిల్ టీని రాత్రి పూట సేవిస్తే మైండ్ రిలాక్స్ అయి నిద్ర చక్కగా పడుతుంది. అదేవిధంగా రాత్రి పూట ప్రాసెస్ చేయబడిన ఆహారాలను కూడా తినకూడదు. నూడుల్స్, రెడీ టు ఈట్ ఫుడ్స్‌ను రాత్రి తినకూడదు. వీటిల్లో అధికంగా ఉండే సోడియం డీహైడ్రేషన్‌ను కలగజేస్తుంది. దీంతో కిడ్నీలపై భారం పడుతుంది. దీర్ఘకాలంలో కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి రాత్రిపూట ఈ ఫుడ్స్‌ను కూడా మానేయాల్సి ఉంటుంది. ఇలా రాత్రి పూట తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. బరువు పెరగకుండా ఉంటారు. గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.

ఎండల్లో పెరటి మొక్కల సంరక్షణ..

ఎండల్లో పెరటి మొక్కల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వేసవికాలమని కుండీల్లోని మొక్కలకు కొంతమంది అదేపనిగా నీరు పోస్తుంటారు. ఇలా చేస్తే మొక్కల వేర్లు మురిగిపోయే ప్రమాదం ఉంటుంది. కాబట్టి..సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయం తర్వాతే మొక్కలకు నీళ్లు పోయాలి. ఈ సమయ మైతేనే.. నీళ్లు నేలలోకి ఇంకిపోవడానికి, వేర్లను చేరుకోవడానికి అనుకూలంగా ఉంటుంది.మొక్కల సంరక్షణలో మొదట చేయాల్సిన పని 'కలుపు'ను ఏరివేయడం.వసంత మాసంలో మొక్కల పెరుగుదల ఎక్కువ. ఈ కాలంలో చీడపీడల బాధ తక్కువ. కాబట్టి, మొక్కలు వేగంగా, ఆరోగ్యంగా పెరుగుతుంటాయి. అయితే మొక్క మరింత ఆరోగ్యకరంగా ఉండా లంటే.. కత్తిరింపులు చేయాలి. క్రాసింగ్, దెబ్బతిన్న కొమ్మలు ఉంటే, వాటిని తొలగించాలి. మొక్కలు బాగా ఎదగాలని ఏ ఎరువులు పడితే అవి పరిమితికి మించి వాడకూడదు. మొక్కలకు సరిపోయేదే ఎన్నుకోవాలి. నత్రజని ఆధారిత ఎరువులు వేసవికి అనుకూలంగా ఉండటంతోపాటు మొక్కల పెరుగుదలనూ ప్రోత్సహిస్తాయి.





రాగి పాత్రల్లో నీళ్లు తాగితే ఎంతో ఆరోగ్యం

రాగి పాత్ర... అంటే ఏంటి అని అడిగే వాళ్ళు కూడా ఉంటారు ఈ రోజుల్లో. ఎందుకంటే... ఇపుడంతా ప్లాస్టిక్, గాజు గ్లాసులే ఎక్కువగా వాడుకలో ఉన్నాయి. వీలైతే పేపర్ గ్లాసులు కూడా వాడేస్తున్నారు. కానీ, రాగి పాత్రలో మంచినీళ్ళు తాగితే ఎంత మంచిదో తెలుసా? ఇది బ్యాక్టీరియాను అరికడుతుందని పరిశోధనలో తేలింది. రాబ్ రీడ్ అనే మైక్రో బయాలజిస్ట్ ప్లాస్టిక్, మట్టి, రాగి పాత్రలలో విరోచనాకారి అయిన బాక్టీరియాతో కూడిన నీటిని వాటిలో ఉంచి, 48 గంటల తరువాత ఆ నీటిపై పరిశీలన చేశాడు. రాగి పాత్రలో ఉంచిన నీళ్ళలో బాక్టీరియా శాతం తగ్గింది. అదే ప్లాస్టిక్, మట్టి పాత్రలో ఉన్న బాక్టీరియా శాతం రెండింతలు అయ్యింది.

రాగి పాత్ర వల్ల ఉపయోగాలు:జీర్ణ వ్యవస్థకు మంచిది: రాగి పాత్రలో నీరు తాగడం వల్ల అసిడిటీ, గ్యాస్, అజీర్ణం వంటివి తగ్గడమే కాకుండా, కడుపుకి హాయి కలిగించి, ప్రాణాంతకరమైన బాక్టీరియాను కూడా నిర్మూలిస్తుంది. కిడ్నీ, లివర్ చురుకుగా పనిచేయడంలో తోడ్పడుతుంది.

బరువు తగ్గిస్తుంది: మనం అధిక బరువు తగ్గడానికి రకరకాల పండ్లు, కూరగాయలు వంటివి తింటూ ఉంటాం. కాని వాటివల్ల వచ్చే ప్రయోజనాల కన్నా, వాటికి ఖర్చుపెట్టిన డబ్బు వ్యర్థం అయిందన్న దిగులే ఎక్కువ. రాగి పాత్రలో నీరు తాగడం వల్ల అది జీర్ణ వ్యవస్థను సరైన మార్గంలో నడిచేలా చేసి, కొవ్వు మరియు ఇతర చెడు బాక్టీరియాను శరీరం నుండి తీసేస్తుంది.

గాయాలను త్వరగా నయం చేస్తుంది: రాగిలో ఉండే యాంటి-బాక్టీరియాతత్వం శరీరంలోని అనేక గాయాలను వేగంగా నయం చేయడంతోపాటు రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరిచి, శరీరంపై ఉన్న గాయాలనే కాకుండా లోపల ఉన్న గాయాలను, ముఖ్యంగా కడుపులో ఉన్నగాయాలను కూడా తగ్గించడంలో సహాయం చేస్తుంది.

వయసును దాచేస్తుంది: కొంతమంది ఆరోగ్యపరంగా ఎంత చురుకుగా ఉన్నా వారి వయసుకు మించి కనిపిస్తూ ఉంటారు. ఈ సమస్య నుంచి బాధపడేవారు చాలామంది ఉన్నారు. ఇలాంటి వారు రాగి నుండి ఉత్పత్తి అయ్యే ప్రయోజనాలతో వారి సమస్య నుండి విముక్తి లభిస్తుంది. ముఖంపై ఉన్న మచ్చలు, ముడతలు వంటివి రాగి తగ్గిస్తుంది.

క్యాన్సర్ వ్యాధి నుండి పోరాడుతుంది: రాగిలో ఉండే యాంటి-ఆక్సిడెంట్స్ క్యాన్సర్ వంటి ప్రాణాంతకరమైన రోగాల నుండి కాపాడుతాయి. అమెరికన్ క్యాన్సర్ సొసైటీ వారు చేసిన పరిశోధనాల ప్రకారం రాగి క్యాన్సర్‌ను ఎలా రానివ్వకుండా చేస్తుందో కనుగొనలేకపోయారు. కాని రాగి నిరంతరం క్యాన్సర్ వ్యాపింపజేసే వైరస్‌ను అడ్డుకోవడంలో తోడ్పడుతుందని ఆ పరిశోధనల్లో తేలింది.

మెదడును మెరుగుపరుస్తుంది: మన శరీర భాగంలో అతి ముఖ్యమైన అవయవాల్లో ఒకటి మెదడు. మనిషి శరీరంలో ప్రతీ ఒక్క భాగానికి మెదడుతో సంబంధాలు కలిగి ఉంటాయి. మెదడు నుండి ఆయా భాగాలకు న్యూరాన్ల ద్వారా సంకేతాలు అందుతాయి. ఈ న్యూరాన్లను మ్మెలిన్ తొడుగు కాపాడుతుంది. రాగిలో ఉండే విలువైన పదార్థాలు ఈ మ్మెలిన్ తొడుగును కపాడంతోపాటు, మెదడును చురుకుగా, యవ్వనంగా తయారుచేస్తుంది. ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ వారి ప్రకారం రాగిని రోజుకు 12మి.గ్రా కన్నా ఎక్కువ తీసుకునే అవసరం లేదు అంటే రాగి పాత్రలో కనీసం 8 గంటలు ఉంచిన మంచి నీటిని రోజుకి 3 నుంచి 4 సార్లు తీసుకుంటే సరిపోతుంది. అలాగే రాగి పాత్రని సబ్బుతో కాకుండా సగం కోసిన నిమ్మ చెక్కతో లేదా వంట సోడాతో రుద్ది నీటితో కడిగితే సరిపోతుంది.

పెరుగులో మేలు చేసే గుణాలు



ఎండాకాలం తరుచుగా ఛాతిలో, కడుపులో మంటపుడుతూ ఉంటుంది. అలాంటప్పుడు చాలామంది కూల్‌డ్రింక్స్ లేదా కూలింగ్ వాటర్ తాగుతారు. వీటికన్నా పెరుగుతో చేసిన లస్సీగానీ, పెరుగు గానీ తింటే సమస్య తగ్గుతుంది. పెరుగులో శరీరానికి మేలు చేసే గుణాలు చాలా ఉన్నాయని ఆహార నిపుణులు చెబుతున్నారు.

ఆహారం తీసుకున్నా కడుపులో మంటగా ఉన్నప్పుడు రోజూ పరగడుపున ఒక కప్పు పెరుగు తింటే చాలా మంచిది. ప్రతిరోజూ పెరుగు తీసుకునే మహిళల్లో వెజైనల్ ఈస్ట్ ఇన్ఫెక్షన్లు వచ్చే చాన్స్ చాలా తక్కువని పరిశోధనలు చెబుతున్నాయి. పెరుగు శరీరంలో తేమ శాతం తగ్గిపోకుండా కాపాడుతుంది. అందుకే జీర్ణవ్యవస్థ పనితీరు బాగుంటుంది. పొట్టలో ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. హైబీపీ కూడా అదుపులోకి వస్తుంది. పని వల్ల బాగా ఒత్తిడికి గురైనవారు పెరుగు తీసుకుంటే అలసట తీరుతుంది. మంచి నిద్రలోకి వెళ్లి మెదడుపై ఒత్తిడి తగ్గుతుంది. కాబట్టి రోజువారీ ఆహారంలో తప్పనిసరిగా పెరుగు భాగం చేసుకోవాలి. పెరుగులో క్యాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలకు, దంతాలకు మేలు చేస్తుంది. పెరుగులో ఫాస్ఫరస్ కూడా ఉంటుంది. ఇది క్యాల్షియంతో కలవడం వల్ల ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటాయి. రోజూ పెరుగు తినడం వల్ల భవిష్యత్తులో కీళ్లనొప్పులు, ఆస్టియోపొరోసిస్ లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

వేములవాడలో వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

తొలిరోజు 'శైలపుత్రి' అలంకారంలో దర్శనమిచ్చిన రాజరాజేశ్వరీ అమ్మవారు

భీమేశ్వరాలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు: రూ. 5,000గా టికెట్ రుసుము ఖరారు



శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం కలశ ప్రతిష్ట, అఖండ దీపస్థాపన, రాజరాజేశ్వర స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, గణపతికి మహాభిషేకం నిర్వహించారు. ఋత్విజులచే చండీ సప్తశతీ పారాయణాలు, జపాలు జరిగాయి. సాయంత్రం దేవీభాగవత ప్రవచనం, అమ్మవారికి చతుష్షష్ట్యోపచార పూజలు, హరిహరుల పల్లకీ సేవ నిర్వహించారు. అనుబంధ భీమేశ్వరాలయంలో అక్టోబర్ 11 నుండి 20 వరకు ప్రత్యేక కుంకుమ పూజలు అందుబాటులో ఉంటాయని, టికెట్ రుసుము రూ. 5,000 అని ఆలయ పి.ఆర్.ఓ పెరిక శ్రీనివాస్ తెలిపారు. డిఈఓ ప్రతాప నవీన్ కుమార్ పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

పోలవరం నిర్వాసితుల ప్యాకేజీని వెంటనే విడుదల చేయాలి

బీజేపీ నేతలకు నేలకోట గ్రామస్తుల వినతి..



ప్రత్యక్ష సాక్షి పోలవరం

పోలవరం ప్రాజెక్టు పున రావాస (ఆర్ అండ్ ఆర్) లబ్ధిదారుల ప్యాకేజీని వెంటనే విడుదల చేయించి, తమకు న్యాయం చేయాలని దేవీపట్నం మండలం, పూడుపల్లి పంచాయతీ, నేలకోట గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సుమారు 150 మంది నిర్వాసితులు పోలవరం జిల్లా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యాలయాన్ని ఆశ్రయించారు.

బీజేపీ జిల్లా అధ్యక్షులు ఈక బుల్లి కొండలు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు)లను గ్రామస్తులు కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. జిల్లా బీజేపీ నాయకత్వం ద్వారా తమ సమస్యను ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. గతంలో నేలకోట గ్రామస్తులకు ప్రభుత్వం ఆర్ ఉ ఆర్ ప్యాకేజీ కింద కేవలం రెండు లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చిందని బాధి తులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిబంధనల ప్రకారం అర్హులైన 18 సంవత్సరాలు నిండిన లబ్ధిదారులకు, కొత్తగా ఏర్పాటైన కుటుంబాలకు రావాల్సిన పూర్తి స్థాయి ప్యాకేజీ మొత్తం ఇప్పటివరకు అందలేదని వాపోయారు.

ప్రాజెక్టు పనులు దాదాపు పూర్తి కావస్తుండటంతో గ్రామం మొత్తం ముంపునకు గురైందని, దీనివల్ల తమకు ఎటువంటి జీవనాధారం, ఉపాధి లేకుండా పోయిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన లబ్ధిదారుల జాబితా అవార్డు (ఆమోదం) పొందినా కూడా, ఇప్పటి వరకు పూర్తిస్థాయి నష్టపరిహారం అందలేదని తెలిపారు. నేలకోట గ్రామం మొత్తాన్ని ఒకే విడతలో సురక్షిత ప్రాంతాలకు తరలించి, అందరికీ పూర్తి స్థాయి పునరావాస ప్యాకేజీతో పాటు ఇళ్ల స్థలాలు, నష్టపరిహారం తక్షణం అందించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి, దేవీపట్నం మండల పార్టీ అధ్యక్షులు కారం రామన్న దొర, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కారం చిన్నబ్బాయి దొర, మండల ప్రధాన కార్యదర్శి దాడి గనిరాజు, దేవీపట్నం మండల బీజేపీ నాయకులు చేదల నాగిరెడ్డి, అరగంటి వీరభద్రారెడ్డి పాల్గొన్నారు. నేలకోట గ్రామ నిర్వాసితులు కలుగుల దుర్గమ్మ, చదల నాగిరెడ్డి, వలల వీరారెడ్డి, వలల దుర్గ భవాని, కదుల నాగమణి, వల్ల పోసిరెడ్డి, చదల రవి ప్రసాద్ రెడ్డి, కోండ్ల సత్యనారాయణ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన బీఆర్ భగవాన్ దాస్

ఆయన స్ఫూర్తితోనే అనేక ఉద్యమాలు చేశాం : మాజీ చీఫ్ విప్ దాస్యం





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

పీడిత ప్రజల సంక్షేమం, వారి హక్కుల సాధన కోసం బీఆర్ భగవాన్ దాస్ నిరంతరం పోరాటం చేశారని, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తితోనే తాము అనేక ఉద్యమాలు నిర్వహిం చామని పేర్కొన్నారు.హనుమ కొండలో బీఆర్ భగవాన్ దాస్ 23వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు.భగవాన్ దాస్ ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలను, హక్కుల సాధన కోసం సాగించిన పోరాటాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.పీడిత, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మర ణీయమని నాయకులు పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని బీఆర్ భగవాన్ దాస్‌కు ఘనంగా నివాళులర్పించారు.

సంస్కారాన్ని నేర్పేవి కథలు డా.దాసరి వెంకట రమణ

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)



విద్య బ్రతకడానికి కావల సిన జీవనభృతిని సంపా దించే మార్గాన్ని సూచిస్తే కథలు మంచి సంస్కారాన్ని నేర్పుతాయని కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ దాసరి వెంకటరమణ అన్నారు. భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ఆధ్వ ర్యంలో హైదరాబాద్ లోని సంగీత కళా నాట్య వేదిక త్యాగరాయగాన సభలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్ష తన జరిగిన సభకు హాజరై కవి, రచయిత విమర్శకులు వైరాగ్యం ప్రభాకర్ సంపాద కత్వంలో వెలువడిన కథాంజలి కథా సంకలనాన్ని ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ కథలు మనిషిలో మార్పుకు దోహదపడ తాయని, నవలలకన్న కథలు రాయడం చాలా కష్టమని అన్నారు. చెప్పదల చుకున్న విషయాన్ని సమ గ్రంగా సంక్షిప్తకరించి చెప్ప డం అంత సులువైంది కాదని అన్నారు.ఆత్మీయ అతిథిగా హాజరైన గంటా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆరుద్ర చెప్పినట్లు ఎన్ని గజాలు రాశామన్నది కాదు, ఎన్ని నిజాలు రాశామన్నది ముఖ్యమని ఈ సంకల నంలోని కథలన్నీ మాన వీయ విలువలకు పట్టం కట్టేలా ఉన్నాయని అన్నారు. విశిష్ట అతిథి డా.వంశీ రామరాజు మాట్లా డుతూ భవానీ సాహిత్య వేదిక ద్వారా 150పుస్తకాలు వెలువరించిన ప్రభాకర్ అభి నందనీయుడు అన్నారు. ఈ సంకలనంలోని కథలను షార్ట్ ఫిలింస్ గా తీసి పిల్ల లకు చూపెడితే చక్కని ఫలితాలు వస్తాయన్నారు. ప్రధాన వక్తగా హాజరైన డా.కాంచనపల్లి గోవర్ధన్ రాజు పుస్తకాన్ని సమీక్షిస్తూ ఏ వాదాలకు చోటు కల్పించ కుండా సమాజానికి మంచి సందేశాన్ని అందించేలా కథలు ఉన్నాయని చెప్తూ కొత్తగా రాస్తున్న వారికి అవకాశం ఇస్తూ సాహిత్య సేవ చేస్తున్న వైరాగ్యం ప్రభాకర్ ను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న, రచయితలు మొదట కథా పఠనం చేశారు. హాజరైన రచయిత లను ఈ సందర్భంగా శాలువా, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు.

భూభారతిలో అక్రమాలకు పచ్చజెండా.. సక్రమ పట్టాలకు మాత్రం నో ఎంట్రీ!

ఒకే సర్వే నంబరులో నిషేధిత భూమికి రిజిస్ట్రేషన్ ఎలా? మార్కెట్ విలువ తగ్గించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారా?



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

భూభారతి పోర్టల్‌లో భూముల నమోదు వ్యవహారంపై అక్రమాలు జరిగాయంటూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మంథని రాజగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. నిషేధిత భూమికి రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని, మరోవైపు సక్రమమైన భూముల సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదని ఆయన ప్రశ్నించారు. భూముల రికార్డులు, మార్కెట్ విలువల నిర్ధారణ, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మంథని గ్రామంలోని సర్వే నంబర్ 94/బి (హెచ్.నంబర్ 2-5/ఏ)కు సంబంధించిన భూముల వ్యవహారంలో 1992 నాటి కట్టడాలు, ఇంటి రికార్డులు, 788/1982 డాక్యుమెంట్ వివరాలను ప్రస్తావిస్తూ ఫిర్యాదుదారు పలు సందేహాలు లేవనెత్తారు. సర్వే నంబర్ 94/డి, లోని భూమి నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. సుమారు 40 సెంట్ల భూమికి సంబంధించిన రికార్డులు, నిషేధిత జాబితా వివరాలను పరిశీలించి వాస్తవాలు వెల్లడించాలని కోరారు.


సంబంధిత భూమి మార్కెట్ విలువ సుమారు రూ.82 లక్షలు ఉండగా, ఖాతా నంబర్ 61183, 0.0526 గుంటల విస్తీర్ణానికి రూ.5.60 లక్షలుగా విలువ చూపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. రూ.5,62,500 విలువ ఆధారంగా స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగినట్లు రాజగోపాల్ ఆరోపించారు. భూమి వాస్తవ మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకున్నారా? ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి నష్టం జరిగిందా? అనే అంశాలపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియలో నిబంధనలు పాటించారా? సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయా? అనే అంశాలపై కూడా అనుమానాలు ఉన్నాయన్నారు. కలెక్టర్ లాగిన్ ద్వారా వివరాల్లో మార్పులు జరిగాయన్న ఆరోపణలపై సాంకేతిక రికార్డులను పరిశీలించి నిజానిజాలు తేల్చాలని కోరారు. అయితే ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ వెలువడాల్సి ఉందన్నారు. మంథని పరిధిలోని సర్వే నంబర్ 1112/ఏ, బి, సి, డి లోని రెండు ఎకరాల భూమికి సంబంధించి డాక్యుమెంట్ నంబర్ 2209/2011, పట్టా వివరాలు, ఎస్ఎల్ఎన్ఎస్/2020/1 దరఖాస్తు తేదీ 26-08-2020ను ఫిర్యాదులో ప్రస్తావించనన్నారు. సంబంధిత భూమి రికార్డులు, దరఖాస్తు స్థితి, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. భూభారతి పోర్టల్‌లో భూముల రికార్డుల నిర్వహణ, నిషేధిత జాబితా మార్పులు, మార్కెట్ విలువల నిర్ధారణపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని రాజగోపాల్ కోరారు. అర్హులైన భూ యజమానులకు న్యాయం చేయడంతోపాటు, నిబంధనలకు విరుద్ధంగా లావాదేవీలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీటి సరఫరా ప్రారంభం

పెగడపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెడపల్లి మండలం



ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి, పంటలకు నీటి కొరత ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతుల పంటలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి, రైతుల పంటలు ఎండిపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందనతో నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి చొరవతో ఎస్సారెస్పీ (ఎస్సారెస్పీ) కాలువ ద్వారా నీటి సరఫరా ప్రారంభమైనట్లు పేర్కొంటూ, ఈ చర్య రైతులకు ఊరటనిస్తుందని తెలిపారు.

నీటి సరఫరాతో పంటలను కాపాడుకునేందుకు అవకాశం ఏర్పడటంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి, రైతుల సమస్యలపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, నీటి సరఫరాకు చర్యలు చేపట్టిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇలాంటి చర్యలను కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాము.

మరవలేని మహనీయుడు అంబేద్కర్..



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపెల్లి మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ" కార్యక్రమాన్ని సోమవారం ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గోడిశేల్ అశోక్ రాజ్,జగిత్యాల జిల్లా ఏ.ఈ.ఈ ఎస్.ఆర్.ఎస్.పి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా గోడిశేల్ అశోక్ రాజ్ జగిత్యాల జిల్లా ఏ.ఈ.ఈ,ఎస్.ఆర్.ఎస్.పి, మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడని,ఆయనను ఒక కులానికి కట్టేసి మాట్లాడటం తగదని, రాజ్యాంగ ఫలాలు అందరికీ పంచిన ఘనత ఆయనదేనని మరువలేని మహనీయుడు అంబేద్కర్ అన్ని కొనియాడారు.

అంబేద్కర్ నామస్మరణ కమిటీ సభ్యులు ప్రజల్లో చైతన్యం నింపేలా ప్రతి సోమవారం సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్,సాతల్ల లక్ష్మణ్, వేల్పుల రాజేష్,ఈ నామస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.? అనంతరం నామస్మరణ కమిటీ సభ్యులు గంగాధర మధుసూదన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం.?ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమాండ్లు,అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు,న్యాయవాది శానికే మహేష్,విశ్వహిందూ పరిషత్తు మండల అధ్యక్షులు ఎనగందుల రమేష్,చెవులమద్ది మల్లేష్, గంగాధర ఆశయ్య,చెవుల మద్ది పోచయ్య,చెవుల మద్ది నరసయ్య,మారంపల్లి రఘు,దూల స్వామి, దాసరపు సదానందం, తదితరులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడిన కాంగ్రెస్ ఎంపీని సస్పెండ్ చేయాలి..

బిజెపి జిల్లా అధ్యక్షులు కోలను సంతోష్ రెడ్డి



ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

బీజేపీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మరియు మహిళా మోర్చా అధ్యక్షురాలు రత్న లక్ష్మి ఆధ్వర్యంలో,మణిపూర్ కాంగ్రెస్ ఎంపీ డాక్టర్.అంగోంచా బీమల్ అకోజం, 11 మంది ఆడబిడ్డలను లైంగిక వేధింపులు చేసినటువంటి కాంగ్రెస్ ఎంపీ పైన ఒక్క మాట కూడా మాట్లాడకుండా, తగిన చెర్యలు తీస్కోకుండా ఉన్నటు వంటి రాహుల్ గాంధీ ఏరాహుల్ ఖాన్ దిష్టి బొమ్మ దహనం ఈరోజు మహిళా మోర్చా హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా అధ్య క్షులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ తన కాంగ్రెస్ పార్టీ ఎంపీ 11 మంది అమ్మా యిల లైంగిక వేధింపులు చేసిన ఎంపీ ని వెంటనే సస్పెండ్ చేయాలనీ, డిమాండ్ చేయడం జరిగింది,సస్పెండ్ చేసే వరకు ఇలాంటి వినూత్న మైన నిరసనలు జిల్లా, రాష్ట్ర, దేశ వ్యాప్తంగా చేస్తామని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పులి సరోత్తంరెడ్డి, ఉమ్మడి మాజీ జిల్లా అధ్యక్షులు దొంతి దేవేందర్ రెడ్డి,రావుల కిషన్, గిరిజన నాయకుడు నాను నాయక్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్.సంద్ర మధు,ఉపాధ్యక్షులు, బైరీ శ్రవణ్, కూతురు రాజు, ఆకుల శ్రీకాంత్,నార్మెట్ట శ్రీనివాస్, కార్యదర్శులు అరణ్య రెడ్డి, జరీనా,కొండం రవీందర్ రెడ్డి,యువమోర్చ అధ్యక్షుడు పున్నం వేణు,మాజీ కార్పొరేటర్ గుజ్జుల వసంత, మహేందర్, డివిజన్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు, యువమోర్చ నాయకులు పాల్గొనడం జరిగింది.

పూసలలో దుర్గా దేవికి ప్రత్యేక పూజలు.. అన్నదానంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు..

ప్రత్యక్ష సాక్షి ,సుల్తానాబాద్

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసల గ్రామంలో దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా పూసాల భక్త మార్కండేయ దేవాలయంలో 11 సంవత్సరాల నుండి నిర్విఘ్నంగా దుర్గా నవరాత్రులు నిర్వహిస్తున్నారు..

సోమవారం దుర్గాదేవి వద్ద ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, దుర్గాదేవి అమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకోవడం జరిగిందని నీలయ్య అన్నారు, ఈ కార్యక్రమంలో వలస భాస్కర్, పేగడ కిషన్, ఓడ్నాల రమేష్,, పేగడ అంజనేయులు ,అడిగొప్పుల లింగమూర్తి, నల్ల వెంకన్న, శంకరయ్య , బీకాం, కండక్టర్ శంకరయ్య, దుర్గామాత భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com